ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



తాడ్వాయి మండలం సంతాయిపేటలోని భీమేశ్వర వాగు వద్ద పూజలు నిర్వహిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

- రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి రూ. 50కోట్లు కేటాయింపు
- నాగిరెడ్డిపేట మండలం తాండూర్‌లోని త్రి లింగేశ్వరాలయాన్ని సందర్శించిన దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- తాడ్వాయి మండలంలోని భీమేశ్వర వాగుకు పూజలు చేసిన మంత్రి

16

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
www.andhrajyothy.com



16

కామారెడ్డి
సోమవారం 21 ఆగస్టు 2017

ముంచెత్తిన వాన

- జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలు
- నిండుతున్న పోచారం, కౌలాస్‌నాలా ప్రాజెక్టులు
- నిజాంసాగర్‌లోకి వస్తున్న 2,947 క్యూసెక్కుల వరద నీరు
- కల్యాణి, సింగీతం రిజర్వాయర్‌ల నుంచి నిజాంసాగర్ ప్రధాన కాలువకు వరదనీరు మళ్లింపు



సింగీతం రిజర్వాయర్ అలుగు ద్వారా పొంగి పొర్లుతున్న వరద నీరు

ఎత్తిన సింగీతం రిజర్వాయర్ గేట్లు

..కళ్యాణి రిజర్వాయర్ గేట్లు

తెగిపోయిన ఎడ్గి పెద్దవాగుపై వేసిన రోడ్డు

మద్నూర్‌లో తడిసి మద్దయిన పెసర పంటను చూపుతున్న రైతులు

కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలను వాన ముంచెత్తింది. ఉభయ జిల్లాల్లో శని, ఆదివారాల్లో కురిసిన భారీ వర్షానికి చిన్ననీటి ప్రాజెక్టులు, వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. మంజీరాకు వరద పోటెత్తుతోంది. పోచారం ప్రాజెక్టు, కౌలాస్ నాలాకు వరద ఉధృతి పెరిగింది. కళ్యాణి ప్రాజెక్టు 3 గేట్లను ఎత్తివేశారు. సింగీతం నుంచి వెయ్యి కూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ఎస్సారెస్పీకి ఇన్‌ఫ్లో పెరిగింది. కందకుర్తి వద్ద గోదావరికి వరద పెరిగింది. జుక్కల్ మండలంలోని పెద్దఎడ్గి వాగుపై వంతెన నిర్మిస్తున్నందున రాకపోకల కోసం వేసిన తాత్కాలిక రోడ్డు కొట్టుకపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గాంధారి మండలం గుజ్జుల్ తండా-లొక తండా మధ్యలో ఉన్న గుజ్జుల్‌వాగులో ప్రమాదవశాత్తు కొట్టుకపోయిన దేవీసింగ్ మృతదేహం కోసం రెస్క్యూ టీం సభ్యులు గాలిస్తున్నారు. గడిచిన రెండు రోజుల్లో కురిసిన వర్షాల వల్ల జిల్లాలోని రైతులు ఊరట చెందారు. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమై ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కొన్నిచోట్ల పంటలు సైతం నీట మునిగాయి.

వివరాలు
లోపలి పేజీల్లో..

2

సమస్యల వలయంలో..
ఎస్సీ వసతి గృహాలు!

- పూర్తి శిథిలావస్థకు చేరిన జిల్లాలోని ఐదు వసతి గృహాలు
- వర్షాలతో పైకప్పుల నుంచి ధారలుగా కారుతున్న నీరు
- గదులలో నుంచి ఎత్తిపోసుకుంటున్న విద్యార్థులు
- బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్న వైనం
- వసతి గృహాలు, మరుగుదొడ్లకు తలుపులు లేక విద్యార్థుల అవస్థలు
- ఈ విద్యా సంవత్సరంలోనూ విద్యార్థులకు అందజేయని బెడ్‌షీట్లు
- మూడు నెలలుగా పత్తాలేని కాస్మోటిక్ ఛార్జీలు
- జిల్లాలో 26 పాఠశాలలు, 5 కళాశాల వసతి గృహాలు



అంగన్‌వాడీల బలోపేతం

- చిన్నారుల కోసం అభివృద్ధి పుస్తకం
- మానసిక ఉల్లాసానికి ఆట వస్తువులు, కొత్తగా సూచిక బోర్డులు

అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉండేలా మహిళా శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పిల్లల అభివృద్ధి పుస్తకాన్ని రూపొందించింది.



2

తల్లి మరణాన్ని తట్టుకోలేక..
ఆగిన కూతురి గుండె



- చావులోనూ వీడని తల్లీకూతుళ్ల ప్రేమానుబంధం
- నాగిరెడ్డిపేట మండలం గోలి లింగాల్‌లో విషాదం

6

హాస్టళ్లు శిథిలమైనా.. పట్టని సర్కారు

● దళితుల హాస్టళ్లలో అన్నీ సమస్యలే ● ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు ● పట్టించుకోని అధికారులు



జర దేఖో

అంతా బహిరంగమే.. ఎల్లారెడ్డి ఎస్సీ హాస్టల్లో తలుపులు లేని మరుగుదొడ్లు



చినుకు పడితే.. పుస్తకాలు పట్టే చేతులు ఇలా..



దాచుకున్నా ఆరేసుకోక తప్పదు.. గదిలో వాన నీటికి తడిసిన దుప్పట్లను ఇలా..

(ఎల్లారెడ్డి టౌన్)

కొత్త రాష్ట్రం, కొత్త పార్టీ పాలనలో దళితుల సంక్షేమం పడకేసింది. బడుగు, బలహీన వర్గాల విద్యాభివృద్ధికి కోట్లు ఖర్చుపెడుతున్నామంటూ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు క్షేత్ర స్థాయిలో పరిస్థితికి పొంతన ఉండటం లేదు. ముఖ్యంగా దళిత విద్యార్థులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన కాస్మెటిక్ చార్జీల బకాయిలు మూడు నెలలుగా నిలిచిపోయాయి. విద్యా సంవత్సరం ప్రారంభమై దాదాపూ మూడు నెలల గడిచినా ఇంత వరకూ హాస్టల్ విద్యార్థులకు బెడ్ షీట్లను ఇవ్వలేదు. మరోవైపు వందల కోట్ల రూపాయల వ్యయంతో ఆధునిక వసతులతో దళితులు, గిరిజనుల కోసం గురుకులాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటను గుప్పిస్తున్న సర్కారు దళితుల హాస్టళ్లకు కనీసం మరమ్మతులు కూడా చేయించడం లేదు. జిల్లాలో మొత్తం 31 ఎస్సీ వసతి గృహాలు ఉన్నాయి. వీటిలో 26 పాఠశాల విద్యార్థుల కోసం, 5 కళాశాల విద్యార్థుల కోసం కేటాయించారు. ఈ వసతి గృహాలలో 2,400 మంది పాఠశాల స్థాయి విద్యార్థులు, 400 మంది కళాశాల్లో చదివే విద్యార్థులు ఉన్నారు. అయితే ఈ వసతి గృహాలు నిర్వహణ అధ్వానంగా ఉంది. వీటిలో ఐదు హాస్టళ్లు ఇప్పటికే శిథిలమైనట్లు అధికారులు కూడా గుర్తించారు. వాన కురిసిందంటే పైకప్పు నుంచి నీరు గదుల్లోకి కారుతుంది. దీంతో విద్యార్థులు తమ పుస్తకాలు, దుస్తులు వాట నీటికి తడవకుండా చూసుకోవడానికి నానా తిప్పలు పడుతు న్నారు. గదులల్లోకి వచ్చిన వాన నీటిని స్పాంజ్‌లతోను, పాత దుస్తులతో తుడిచి బక్కెట్ల ద్వారా బయట పారబోస్తారు. కిటికిలకు తలుపులు ఉండవు. దీంతో చలికి తట్టుకోలేని విద్యార్థులు తరచూ జలు బు, చలి జ్వరాల బారిన పడుతు న్నారు. పైకప్పుల నుంచి కురుస్తున్న వర్షపు నీటికి దుప్పట్లు, పుస్తకాలు తడిసి పోతుండడంతో కంటి మీద కునుకులేకుండా గడుపు తున్నారు. శిథిలావస్థలో ఉన్న హాస్టల్ భవనం ఎప్పుడు కుప్పకూలి పోతుందో ననే భయంతో బిక్కు బిక్కుమంటూ ప్రాణాలు అర చేతిలో పెట్టకుని కాలం వెళ్లదీస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదం జరగ కముందే మొద్దు నిద్ర వీడి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరు తున్నారు.

మర్మతులు కూడా చేయించని పాలకులు

కామారెడ్డి జిల్లాలో మొత్తం 31 ఎస్సీ వసతి గృహాలు ఉన్నాయి. వీటిలో 2,400 పాఠశాల విద్యార్థులు, 400 మంది కళాశాల విద్యార్థులు ఆశ్ర యం పొందుతున్నారు. వీటిలో అనేకం 1970 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వాలు నిర్మించినవే. 50 ఏళ్లుగా నిర్వహణా లోపం కారణంగా చాలా వరకూ శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇందులో ఐదు హాస్టళ్లు పూర్తిగా శిథిలమయ్యాయని, నివాసయోగ్యానికి పనికి రావని కూడా అధికారులు గుర్తించారు. వీటిలో పిట్లం, జుక్కల్, ఎల్లారెడ్డి, బాన్సువాడ, దోమకొండలోని వసతి గృహాలు ఉన్నాయి. ఇప్పటికే పైకప్పు పెచ్చులూడి విద్యార్థులపై పడటంతో పలువురు గాయపడ్డ సంఘటనలు కూడా జరిగాయి. ఇక వర్షం కురిసిందంటే వరుణుడు గదుల్లో ఉన్నట్లే. పైకప్పు నుంచి నీరు ధారలుగా కారుతుంది. అసలే కిటికీలకు తలుపులు లేక చలికి వణికిపోతున్న విద్యార్థులు వాన కురిస్తే తడిసి ముద్ద వుతున్నారు. ఈ హాస్టల్ భవనాలు ఎప్పుడైనా కుప్పకూలే ప్రమాదం ఉన్నందున వాటిని కూలగొట్టి ఆ స్థానంలో కొత్తగా భవ నాలు నిర్మించాలంటూ అనేక సార్లు ప్రతిపాదనలు పంపినా పాలకులు పట్టించుకోవడం లేదని సంబంధిత అధికారులు వాపోతున్నారు. దీంతో పాలకుల నిర్లక్ష్యం విద్యార్థులకు శాపంగా మారింది.

> జిల్లా వ్యాప్తంగా షెడ్యూల్డు కులాలకు చెందిన విద్యార్థుల కోసం 31 వసతి గృహాలుండగా.. వాటిలో అనేకం 50 ఏళ్ల క్రితం నిర్మించినవే. ఎస్సీల అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు పాలకులు చేస్తున్న ప్రకటనలు ఉత్తివేననడానికి పిట్లం, జుక్కల్, ఎల్లారెడ్డి, బాన్సువాడ, దోమకుండ హాస్టళ్లే నిదర్శనం. ఈ ఐదు హాస్టళ్లు నివాస యోగ్యం కావని, వాటిని కూలగొట్టి ఆ స్థానంలో కొత్తవి నిర్మించాలంటూ అధికారులే చెప్పినా, అనేకసార్లు ప్రతిపాదనలు పంపినా పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఏదైనా జరగరాని ప్రమా దం జరిగితే బాధ్యత ఎవరిదో ప్రభు త్వమే సమాధానం చెప్పాలి.

అన్నింటా సమస్యలే..

ఈ ఐదు హాస్టళ్లే కాదు.. దాదాపు మిగతా వసతి గృహాల్లో కూడా పరిస్థితులు మెరుగ్గా లేవు. ఆ భవనాలు కూడా దీర్ఘ కాలంగా కనీసం మరమ్మతులకు కూడా నోచుకోవడం లేదు. స్వచ్ఛ భారత్ అంటే కేంద్ర, స్వచ్ఛ తెలంగాణ అంటూ రాష్ట్రం ఇస్తున్న ప్రకటనలు హాస్టళ్లకు వర్తించడం లేదు. కిటికీలకే కాదు మరుగుదొడ్ల సైతం తలుపులు ఉండవు. దీంతో అంతా బహిరంగంగానే జరుగుతున్నాయి. కనీసం నీటి వసతి కూడా విద్యార్థుల సంఖ్యకు సరిపడా లేదు. దీంతో విద్యార్థుల అవస్థలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి.

అందని కాస్మోటిక్ చార్జీలు..
ఊసు లేని బెడ్ షీట్ల పంపిణీ

జిల్లా వ్యాప్తంగా ఎస్సీ వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం బెడ్‌షీట్లను పంపిణీ చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. చలికి తట్టుకోలేని వారు తమ ఇళ్ల నుంచి దుప్పట్లు తెచ్చుకుని కాలం గడుపుతున్నారు. కొందరు పాత బెడ్ షీట్లతోనే కాలం వెల్లదీస్తున్నారు. కిటికీలకు తలుపులు లేకపోవడంతో దోమల బెడద తట్టుకోలేక పోతున్నామని వాపోతున్నారు. కాగా విద్యార్థులకు గత 3 నెలలుగా కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం విడుదల చేయడం లేదు. ప్రభుత్వం చార్జీలను విడుదల చేసినా.. జిల్లా ట్రెజరీ కార్యాలయంలో సాంకేతిక సమస్యలు అడ్డుపడుతున్నాయి. ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించాలని, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని తమ కడగండ్లను తీర్చాలని విద్యార్థులు కోరుతున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో

చిన్నారుల కోసం అభివృద్ధి పుస్తకం

(కామారెడ్డి)

అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉండేలా మహిళ శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పిల్లల అభివృద్ధి పుస్తకం రూపొందించింది. ఈ నెల 11వ తేదీన ఈ పుస్తకాలు జిల్లాకు చేరుకున్నాయి. ఇందులో 3 నుంచి 4 ఏళ్ల వయస్సు ఉన్న వారికి, అలాగే 4 నుంచి 5 ఏళ్ల పిల్లలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని నమోదు చేస్తారు. పిల్లల శారీరక, సామాజిక, వ్యక్తిగత, భావోద్వేగ, మేధోవికాసం, భాష, నేర్చుకునే రీతులు, అభివృద్ధితో పాటు వారు ఎన్ని రోజులు అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరయ్యారు, వారి బరువు ఎంత, ఎత్తు ఎంత తదితర వివరాలను కూడా ఆ అభివృద్ధి పుస్తకాల్లో నమోదు చేస్తారు. దీంతో పాటు ప్రతీ నెల వారి తల్లిదండ్రులతో టీచర్లు సమావేశాలను నిర్వహిస్తారు. ఏటా జూలై, డిసెంబర్, ఏప్రిల్ నెలల్లో పూర్తి స్థాయి అభివృద్ధిని ఈ పుస్తకాల్లో స్టార్ రూపంలో చూపిస్తారు. పిల్లల అభివృద్ధిని బట్టి వారి తల్లిదండ్రులతో టీచర్లు వ్యక్తిగతంగా మాట్లాడి తగిన సలహాలు సూచనలు ఇస్తారు. అంగన్‌వాడి కేంద్రాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారో ఇంటివద్ద కూడా అలాగే తీసుకోవాలని సూచిస్తారు. తల్లిదండ్రులు తమ పిల్లల గురించి సంపూర్ణంగా తెలుసుకునేందుకు రూపొందించిన ఈ పుస్తకాలు అంగన్‌వాడీ టీచర్ల వద్ద ఉంటాయి.



అంగన్‌వాడి కేంద్రంలో విద్య నేర్చుకుంటున్న చిన్నారులు

కొత్త ఆటవస్తువులు..

చిన్నారుల కోసం బ్యాటు-బాల్, వాలీబాల్, బాస్కెట్ బాల్, హోలా హుక్కు, బ్లాక్ బోర్డు, ఉయ్యాలలను అంగన్వాడీ కేంద్రాలకు అందజేయనున్నారు. కేంద్రాల సూచిక బోర్డులను ఇచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

చిన్నారుల ఆరోగ్యం కోసమే..

రాధమ్మ,

జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి, కామారెడ్డి



ఆరోగ్యవంతమైన పిల్లలను సమాజానికి అందించేందుకు ఈ అభివృద్ధి పుస్తకం దోహద పడుతుంది. నిత్యం అంగన్‌వాడీ టీచర్ల పర్యవేక్షణలో పిల్లల్లో పెరుగుదల స్థాయిని మెరుగుపరచడంతో పాటు వారి శారీరక, మానసిక అభివృద్ధికి మేలుచేసిన వారమవుతాం. పిల్లల అవసరాలనుగుర్తించి వారికి కావాల్సిన పౌష్టికాహారం, ఇవ్వాల్సిన శిక్షణపై తల్లిదండ్రులు కూడా అవగాహన కలిగి ఉండేలా అనేక చర్యలు తీసుకుంటున్నాం.

గల్లంతైన వ్యక్తి కోసం గుజ్జుల్ డ్యాంలో రిస్క్ టీం గాలింపు

● అందోళనలో కుటుంబ సభ్యులు



గుజ్జుల్ డ్యాంలో గాలిస్తున్న రిస్క్ టీం, ఇన్‌సెట్‌లో దేవీసింగ్ (ఫైల్)

గాంధారి: శనివారం రాత్రి గుజ్జుల్ తండా, లొంక తండా మధ్యలో గుజ్జుల్ వాగులో ప్రమాదవశాత్తు గల్లంతయిన లొంకతండాకు తేజావత్ దేవీసింగ్ కోసం గుజ్జుల్ డ్యాంలో ఆదివారం రిస్క్ టీం సభ్యులు గుజ్జుల్ డ్యాంలో గాలిస్తున్నారు.దేవీసింగ్ పనులు ముగించుకోని నిన్న రాత్రి లొంకతండాకు బయలుదేరగా ప్రమాదవశాత్తు గుజ్జుల్ వాగులో ప్రవాహం ఎక్కువై ద్విచక్ర వాహనంతో కొట్టుకుపోవడంతో కుటుంబ సభ్యులు,బంధువులు అందోళణ చెందుతున్నారు. గల్లంతు అయి సుమారు 24 గంటలు గడిచిన ఎలాంటి సమాచారం లేకపోవడంతో బంధువులు, కుటుంబ సభ్యులు అంధోళణ చెందుతున్నారు. ఆదివారం ఉదయం గుజ్జుల్ వాగు పక్కనా ద్విచక్రవాహనం తేలింది. రెవెన్యూ అధికారులు, పోలీసులు రిస్క్ టీంతో పరిస్థితిని సమీక్షిస్తున్న ఎలాంటి ఆదారాలు దొరకకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. గుజ్జుల్ డ్యాంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు రిస్క్ టీంలు గాలించిన ఎలాంటి జాడ కనిపించలేదు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి గుజ్జుల్ డ్యాం వద్దకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రభుత్వం తరుపున దేవీసింగ్ కుటుంబానికి రూ.5లక్షలను ఇవ్వడానికి కృషి చేస్తానన్నారు. రిస్క్ టీం సభ్యులు దేవీసింగ్ ఆధారాలు దొరికెంత వరకు అనువనువు వేతికిస్తామని ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ నల్లమడుగు సురేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. గుజ్జుల్ డ్యాంలో దేవీసింగ్ ఆధారాలు దొరికేంత వరకు అనువనువు వేతికించాలని తహసీల్దార్ లక్ష్మణ్‌ను ఎమ్మెల్యే అదేశించారు. టీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు ముకుందరావు, శివాజిరావు, గుజ్జుల్ సర్పంచ్ నరేందర్, మండలంలోని నాయకులు, అక్కడే ఉండి పరిస్థితిని సమీక్షించి బంధువులను కుటుంబ సభ్యులను ఓదార్చుతున్నారు.

నసురుల్లాబాద్ అటవీ ప్రాంతంలో చిరుతపులి సంచారం ?

● చిరుత దాడిలో 8 గొర్రెలు మృతి



మృతి చెందిన గొర్రెలు

బీర్కూర్ : నసురుల్లాబాద్ మండల కేంద్రానికి సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో చిరుతపులి సంచరిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.శనివారం చిరుత పులి దాడిలో 8 గొర్రెలు మృతి చెందినట్లు గొర్రెల కాపరి తెలిపాడు. వివరాలు ఇలా ఉన్నాయి. నసురుల్లాబాదు మండల కేంద్రానికి చెందిన చుంచు కపిల్ ఇటీవల ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకం కింద 20 గొర్రెలు, 1 పోటేలును పొందాడు. అయితే మరో గొర్రెల కాపరికి తన గొర్రెలను అప్పగించి వేరే పనుల్లో నిమగ్నమయ్యాడు. ఇది ఇలా ఉండగా శనివారం గొర్రెల కాపరి కపిల్‌కు చెందిన గొర్రెలను తీసుకుని అటవీ ప్రాంతానికి వెళ్లాడు. కాపరి గొర్రెలను అడవిలో మేతకు వదిలి, మధ్యాహ్నం సరపురం హనుమాన్ ఆలయం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నాడు. దీంతో 8 గొర్రెలు అడవిలో తప్పిపోయాయి.మిగిలిన గొర్రెలు ఇంటికి వచ్చేశాయి. ఆదివారం గొర్రెల కోసం అటవీ ప్రాంతంలో వెతుకగా 8 గొర్రెలు మృతిచెంది ఉన్నాయని బాధితుడు తెలిపాడు. గొర్రెల మెడ భాగంలో చిరుతపులి కొరికనట్లు ఆనవాల్లు ఉన్నాయని, మృతిచెందిన గొర్రెలను అటవీశాఖ అధికారులకు చూపించామన్నాడు.

విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలి

● కలెక్టర్ సత్యనారాయణ ● భిక్కనూరు గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ



గురుకుల పాఠశాల రిజిష్టర్లను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ

భిక్కనూరు: ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఒక లక్ష్యంతో చదివి మంచి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని జిల్లా కలెక్టర్ సత్యనారాయణ మండలంలోని భిక్కనూరు రైల్వేస్టేషన్ గ్రామసమీపంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులకు సూచించారు. ఆదివారం గురుకుల పాఠశాలను కలెక్టర్ సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం గురుకులాలపై ప్రత్యేక దృష్టి సారించనట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోని విద్యార్థులు బాగా చదవాలన్నారు. కోపతాపాలు పనికిరావని, తన కోపమే తన శత్రువని అన్నారు. ఇప్పుడు లక్ష్యంగా బాగా చదివితే భవిషత్తు ఆనందమయం అవుతుందన్నారు. విద్యార్థులు గొడవలు పడోద్దని సూచించారు. అనంతరం హాస్టల్‌లో ఏమైన సమస్యలున్నాయా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంతకుముందుగా ప్రిన్సిపల్ కార్యాలయంలో రిజిష్టర్లను, రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ అశోక్, ఉపాధ్యాయులు ఆంజనేయశర్మ, వైద్యుడు బస్వయ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పూర్ణ సినిమాను తిలకించిన కలెక్టర్, జిల్లా అధికారులు..

కామారెడ్డి: కామారెడ్డి ప్రియా.70.ఎం.ఎంలో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన బాలిక మాలోత్‌పూర్ణపై వచ్చిన పూర్ణ సినిమాను ఆదివారం జిల్లా కలెక్టర్ సత్యనారాయణతో పాటు, జిల్లా అధికారులు గంగాధర్, అంజయ్య, అశోక్, వసతిగృహా అధికారులు వీక్షించారు. వసతిగ్రహం పిల్లలకు ఉచితంగా సినిమాను చూపించడం జరిగింది. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు వెయ్యి మంది ఈ సినిమాను తిలకించారు.


మహారాష్ట్రకు వెళ్లిన జీవవైవిద్య కమిటీ సభ్యులు



మహారాష్ట్రలోని అడవులను పరిశీలించడానికి వెళ్లిన బృందం


మాచారెడ్డి: తెలంగాణ జీవ వైవిద్య కమిటీ సభ్యులు మహారాష్ట్రలోని గడ్చీరోలి జిల్లా అల్లపల్లికి వెళ్లారు. అక్కడ అటవిప్రాంతాన్ని పరిశీలించారు. అటవీ ప్రాంతంలో గల జీవ జంతువులను ఎలా రక్షించాలి, అడవులను ఎలా పెంచాలి పెంచడం వల్ల కలిగే లాభాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కమిటీలో మాచారెడ్డి మండల మైనార్టీ సెల్ కన్వీనర్ అస్లాం కూడా కమిటీ ద్వారా అక్కడికి వెళ్లారు. అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జీవ వైవిద్య ప్రతినిధులు రాజేందర్, సాయిలు పాల్గొన్నారు.

••• ప్రాజెక్టుల సమాచారం •••




	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,055.50	90.31	9.656	10200	50
నిజాంసాగర్	1,405.00	1,381.82	17.5	2.679	2947	0

బంగారం ధరలు



బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ.	30,300
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ.	29,900
వెండి	10 గ్రాములకు	రూ.	425

సినిమా గైడ్ కామారెడ్డి



ప్రియా70 ఎంఎం	..	నేనే రాజు నేనే మంత్రి
ప్రియా 35 ఎంఎం	..	ఫిదా
శాంతి	..	లై
దర్శన్	..	జయ జానకి నాయక

టీఎస్ సీపీఎస్‌ఈఏ సామూహిక సెలవుకు మద్దతు

● పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు అంబీర్‌మనోహర్‌రావు

కామారెడ్డి: సెప్టెంబర్ 1న టీఎస్‌సీపీఎస్‌ఈఏ తలపెట్టిన సామూహిక సెలవుకు పీఆర్టీయూ తెలంగాణ తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు అంబీర్‌మనోహర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఓపీఎస్, సీపీఎస్ ఉద్యోగులందరుసెప్టెంబర్ 1న జిల్లా కేంద్రాల్లో జరిగే ధర్నా, దీక్ష కార్యక్రమానికి పీఆర్టీయూ తెలంగాణ ఉపాధ్యాయ సంఘం సామూహిక సెలవులో పాల్గొని టీఎస్‌సీపీఎస్‌ఈఏ నిర్వహించే ప్రత్యేక్ష కార్యక్రమాల్లో పాల్గొంటామని తెలిపారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించేవరకు పీఆర్టీయూ తెలంగాణ ఉపాధ్యాయ సంఘం నిరంతర అంధోళన కార్యక్రమాలు చేపడుతూ వారికి నైతిక మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, టీఎస్‌సీపీఎస్‌ఈఏ సామూహిక సెలవుకు తమ సంఘం మద్దతు ప్రకటిస్తూ సాముహిక సెలవుల్లో పాల్గొంటున్నట్లు వేరోక ప్రకటనలో తెలిపారు.

కామారెడ్డి రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛభారత్

కామారెడ్డి: ప్రధాని నరేంద్రమోదీ పిలుపుమేరకు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని కామారెడ్డి రైల్వే స్టేషన్‌లో ఆదివారం రైల్వే అధికారులు నిర్వహించారు. కామారెడ్డి రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌పాంలో, అవరణలో పొడి , తడి చెత్తను తొలగించారు. ప్రయాణికులకు స్వచ్ఛభారత్ కార్యక్రమం వల్ల ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, రాము, శ్రీకాంత్, గిరిరాజ్, నాగభూషణం చారీ, రవికుమార్, సత్యం, రాకేష్‌కుమార్ యాదవ్, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం



లలిత (ఫైల్)

మాచారెడ్డి: మండలంలోని మంథెనిదేవునిపల్లికి చెందిన ఓ మహిళ అదృశ్యమైనట్లు ఎస్సై నరేష్ తెలిపారు. గ్రామానికి చెందిన మొల్ల లలిత(45) ఈ నెల 1న ఇంటి నుంచి వెళ్లిపోయిందని అప్పటి నుంచి కుటుంబ సభ్యులు చుట్టుపక్కలా బంధువుల ఇళ్లలో వెతికినాఅచూకి లభించకపోవడంతో భర్త లింగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

'మట్టి వినాయకుడిని పూజించడం అంటే ప్రకృతిని పూజించడంతో సమానం'

భిక్కనూరు: మట్టి వినాయకుడిని పూజించడం అంటే ప్రకృతిని పూజించడంతో సమానమని జడ్పీటీసీ నంద రమేష్, మార్కెట్ కమిటీ చెర్మన్ అమృతరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో వారు చిన్నారులకు మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ మనకు జీవాన్ని, జీవితాన్ని, మనుగడను ఇస్తున్న ప్రకృతిని పూజించే అవకాశం వినాయక చవితి పండుగతో లభిస్తుందన్నారు. వినాయకచవితి పండుగ ప్రకృతితో ముడిపడి ఉంటుందని అన్నారు. మట్టి వినాయకుడిని మాత్రమే పూజించడంతో పర్యావరణ పరిరక్షణకు మనవంతు భాధ్యతను నిర్వర్తించిన వాళ్లమవుతామని, శాస్త్రం సైతం మట్టితోనే వినాయకుడిని చేయాలని చెబుతుందన్నారు.

మొక్కుబడిగా పారిశుధ్య పనులు

● ముందు చూపులేని అధికార యంత్రాంగం ● నష్టం జరిగినప్పుడే ఉరుకులు పరుగులు ● ప్రతీ యేడాది ఇదే పరిస్థితి



విద్యానగర్ కాలనీలో చెత్త తొలగించని దృశ్యం



గొల్లవాడలో మురికి కాలువ దుస్తితి

కామారెడ్డి: కామారెడ్డి పట్టణంలో పారిశుధ్య పరిస్థితి మొక్కుబడిగా సాగుతుంది. అసలే వర్షాకాలం కావడంతో వ్యాధులు పొంచి ఉంటాయని అధికారులకు తెలిసిన ముందు చూపుతో చర్యలు చేపట్టడంలో అధికారులు విఫలమవుతున్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రంగా మారినా పారిశుధ్య నిర్వహణలో అధికారుల తీరు మాత్రం మారడంలేదు. వారం రోజులవుతున్న కాలనీల్లో చెత్తను తొలగించడం లేదు. మున్సిపల్ అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని పట్టణ ప్రజలు అరోపిస్తున్నారు. పట్టణంలోని విద్యానగర్, అశోక్‌నగర్, వివేకనందా కాలనీ, శ్రీరాం నగర్ కాలనీ, కాకతీయ నగర్ కాలనీ, ఎన్‌జీవోఎస్ కాలనీల్లో కూడా చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికే నిదర్శనంగా నిలుస్తున్నాయి. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉండే కాలనీల పరిస్థితే ఇలా ఉంటే మిగతా లోతట్టు ప్రాంతాలు, పట్టణ పరిసరా కాలనీల పరిస్థితి మరింత అధ్వానంగా ఉన్నాయి. వర్షాకాలం వర్షాలు కురుస్తుండడంతో దోమలు విజృంభిస్తున్నాయి. దోమల నివారణకు పారిశుధ్య అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. దీంతో దోమల భారిన పడి పలువురికి విషజ్వరాలు సోకుతున్నాయి. అధికారులు మాత్రం పారిశుధ్యం తీరుపై పట్టించుకోవడం లేదని పట్టణ ప్రజలు అరోపిస్తున్నారు. పట్టణంలోని 33 వార్డులలో ఇదే పరిస్థితి నెలకొందని పట్టణ ప్రజలు వాపోతున్నారు. వార్డు కౌన్సిలర్‌లు సైతం పారిశుధ్య సిబ్బంది, మున్సిపల్ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రతీ వర్షాకాలం సీజన్‌లో దోమల నివారణకు ఫాగింగ్ చేయడం, అయిల్ బాల్స్ వదలడం వంటి కార్యక్రమాలు చేయాల్సిన పారిశుధ్యశాఖ అధికారులు ఈ సీజన్‌లో ఒక్కసారి కూడా ఫాగింగ్ చేసిన పాపాన పోలేదు. దీంతో దోమలు ఆయా కాలనీల్లో విజృంభిస్తున్నాయి. సాయంత్రం అయిందంటే దోమలతో ఎగలేకపోతున్నామని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది చెత్తను తొలగించి ఫాగింగ్ కార్యక్రమాలు చేపడితే దోమలను నివారించవచ్చు. ఇప్పటికైనా అధికారులు దోమల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఇంటర్వ్యూ

వినాయక ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



ప్రసన్నరాణి, డీఎస్పీ, కామారెడ్డి

ఆంధ్రజ్యోతి : వినాయక ఉత్సవాలకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు?

డీఎస్పీ : ఇప్పటికే శాంతి కమిటీ సమావేశం నిర్వహించాం. మండపాలకు ఖచ్చితంగా అనుమతి తీసుకోవాలి. మేము ఇచ్చిన క్రమ సంఖ్య ప్రకారమే నిమజ్జన ర్యాలీ ఉంటుంది. ఉత్సవాలను శాంతి యుతంగా జరిపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.

ఆంధ్రజ్యోతి:వినాయకచవితి సందర్భంగా ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేశారా?

డీఎస్పీ: గ్రామాల్లో వినాయకచవితి సందర్భంగా ఉత్సవాలను ఎలా నిర్వహించుకోవాలో స్థానిక ఎస్సైలతో శాంతికమిటీ సమావేశాలను నిర్వహిస్తున్నాం. ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచిస్తున్నాం. ప్రతీ గ్రామానికి ఒక కానిస్టేబుల్‌కు ఇన్‌చార్జీగా ఏర్పాటు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: గ్రామాలకు పోలీసులను దత్తతగా ఎప్పటి నుంచి ఏర్పాటు చేస్తున్నారు?

డీఎస్పీ: గ్రామాలకు ప్రత్యేక పోలీసులను త్వరలోనే ఏర్పాటు చేస్తాం.

ఆంధ్రజ్యోతి: మహిళలకు ఇబ్బందులు కలుగకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డీఎస్పీ: షీటీం బృందాలను ఏర్పాటు చేసి మహిళలకు,బాలికలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన షీటీంలకు సమాచారం అందించాలని ఆ కళాశాలలో, పాఠశాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: డివిజన్‌లో దొంగ తనాలు ఎక్కువగా జరుగుతున్నాయి.దీనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డీఎస్పీ: డివిజన్‌లో దొంగతనాలు నివారించడానికి సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్నాం. దొంగతనాలు జరిగిన ప్రదేశాలను పరిశీలించి బాధితులతో మాట్లాడి దొంగతనాల నివారణకు తీసుకోవాల్సిన సూచనలు సలహాలు అందజేస్తున్నాం.ఎవరైనా ఇంటికి తాళం వేసి వెళితే పోలీసులకు సమాచారం అందించాలి.

- కామారెడ్డి

'పేదింటి ఆడపిల్లలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం'



ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరుతున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు

రామారెడ్డి: పేదింటి ఆడపిల్లలు తల్లిదండ్రులకు భారం కాకుండా ఆదుకోవడానికే కల్యాణ లక్ష్మి పథకం ముఖ్య ఉద్దేశ్యమని ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో 36 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్ద అన్నగా ఉండి ఈ పథకాన్ని అందిస్తున్నాడన్నారు. మండలంలో 36 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ప్రతీ ఒక్కరు తప్పకుండా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం మండల కేంద్రంలో ఎమ్మెల్యే సమక్షంలో మండలానికి చెందిన పలువురు, కాంగ్రెస్, బీజేపీ నాయకులు టీఆర్‌ఎస్‌లో చేరారు. వారిలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రంగురవీందర్‌గౌడ్, గౌడ సంఘం సభ్యులు, బీజేపీ సభ్యులు చేరారు. వీరంతా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి టీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్‌రావు, సర్పంచ్ శైలజశ్రీనివాస్, తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి, వీఆర్వో నారాయణ రావు, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నారెడ్డి రాజిరెడ్డి, ఉపసర్పంచ్ నర్సారెడ్డి, ఎంపీటీసీలు నామాల యాదగిరి, శెట్టిలతరాజు, టీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి కూడలి బాల్‌రాజు, ఎస్టీ సేల్ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, నాయకులు పడిగెల శ్రీనివాస్, రాజేందర్‌గౌడ్, లింబాద్రి గౌడ్, సిద్దిరాములు, శ్రీశైలం, ల్యాగల మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

కామారెడ్డి: జిల్లా కేంద్రంలో ఆదివారం స్వర్గీయ ప్రధాని రాజీవ్‌గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ప్రధానిగా రాజీవ్‌గాంధీ చేపట్టిన సంస్కరణలో భాగంగా టెక్నాలజీ గ్రామాస్థాయిలో అందుబాటులోకి వచ్చిందన్నారు. ఆయన చేసిన సేవలను దేశప్రజలు మరిచిపోలేదన్నారు. దేశంలో టెక్నాలజీ రంగాన్ని తీసుకువచ్చిన ఘనత రాజీవ్‌గాంధీదే అన్నారు. అనంతరం నిజాంసాగర్ చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సీడీసీ చైర్మన్ కారంగుల ఆశోక్‌రెడ్డి, గోనే శ్రీనివాస్, కోలిమి భీంరెడ్డి, విజయ్‌కుమార్ రెడ్డి, భూమని బాల్‌రాజు, నిమ్మ దామోదర్‌రెడ్డి, ప్రభాకర్ యాదవ్, బట్టు మోహన్, బాబా, కాకర్ల శేఖర్, గంగాధర్, చింతల శ్రీనివాస్, పిల్లిమల్లేష్, కోయల్‌కర్ కన్నయ్య పాల్గొన్నారు.

భిక్కనూరులో..

భిక్కనూరు:మండలకేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం దివంగత మాజీప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని గ్రామపంచాయతీ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల రాజీవ్‌గాంధీ విగ్రహానికి గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఎడ్ల రాజారెడ్డి, సర్పంచ్ నర్సింహారెడ్డి పీసీసీ కార్యదర్శి అశోక్, మాజీ ఎంపీపీ బల్యాల రేఖసుదర్శన్, నాయకులు కుంట లింగారెడ్డి, లింబాద్రి, అందె దయాకర్‌రెడ్డి, ఉదయ్‌శర్మ, మల్లారెడ్డి, సుదర్శన్, కల్లూరి వెంకటి, సిద్ధరాములు, సిద్దాగౌడ్, నర్సింలు, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

దోమకొండలో..

దోమకొండ : మండల కేంద్రంలో ఆదివారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ నాయకలు ఘనంగా జరుపుకున్నారు. దోమకొండలోని కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నినాదాలు చేశారు. అనంతరం ఆయన చేసిన సేవలను కోనియాడారు. కార్యక్రమంలో మాజీ జేడ్పీటీసీ తిగల తిర్మల్ గౌడ్, ఐరేని నర్సయ్య, నల్లపు శ్రీనివాస్, సాయబుగారి రాజు, ఎండీ షమ్మి, సీతారాం మధు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డిలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎండ్రియాల్‌లో ఉచిత వైద్య శిబిరం

తాడ్వాయి: మండలంలోని ఎండ్రియాల్ గ్రామంలో ఆదివారం అంబేద్కర్ సంఘం, లిమిట్ లేస్ లవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు అన్వేష్, అనుదీప్, పద్మ, రేచల్ డైటోషియన్ వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో 211 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు పంపినీ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం ఆధ్యక్షుడు గడ్డం బాబు మాట్లాడుతూ గ్రామంలోని పేద ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించాలనే ఉద్దేశ్యంతోనే ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. గ్రామంలోని పేదలకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులు అందించినట్లు ఆయన తెలిపారు.

కామారెడ్డి మున్సిపల్ అధికారుల ఫోన్ నెంబర్లు

మున్సిపల్ చైర్‌పర్సన్	..	9849747047
వైస్ చైర్మన్	..	9848278690
మున్సిపల్ కమిషనర్	..	9849907825
ఏఈ	..	9849907822
ఆర్ఐ	..	8331895732
టీపీవో	..	9849907824

ఆంధ్రజ్యోతి
5
ఎల్లారెడ్డి
కామారెడ్డి । సోమవారం 21 ఆగస్టు 2017
ఎల్లారెడ్డి । లింగంపేట్ । గాంధారి । నాగిరెడ్డిపేట

ప్రభుస్వామి ఆలయంలో ముగిసిన శ్రావణమాస ఉత్సవాలు

లింగంపేట : మండల కేంద్రంలోని ప్రభుస్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా గత 41రోజులుగా చేస్తున్న ఉత్సవాలు నేటితో ముగిశాయి. భక్తులు 41రోజులుగా ప్రత్యేకపూజలు నిర్వహించి భజనలు చేశారు. చివరిరోజు జోరువర్షంలోను మండల కేంద్రంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాలు కొట్టారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటేశం, శ్రీహరి, విశ్వనాథం, దత్తురాంలు, ప్రభులింగం, అమృత్‌రావు, సంతోశ్, రవి, నటరాజ్‌లతో పాటు వందల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

రుబెల్లా వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి



రవీందర్‌రెడ్డి, వైద్యాధికారి ఎర్రాపహాడ్

ఆంధ్రజ్యోతి: రుబెల్లా వ్యాక్సిన్‌పై ప్రజలకు అవగాహన కల్పించారా?

వైద్యాధికారి: రుబెల్లా వ్యాక్సిన్‌పై ప్రజలకు అవగాహన కల్పించాం. గత నెలరోజులు నుంచే ఈ వ్యాక్సిన్ తీరుపై ప్రజలకు వివరిస్తున్నాం.ఈ వ్యాక్సిన్‌ను అందరు సద్వినియోగం చేసుకోవాలి.

ఆంధ్రజ్యోతి: మండలంలో రుబెల్లా వ్యాక్సినేషన్‌కు ఎంత మందిని గుర్తించారు?

వైద్యాధికారి: మండలంలో రుబెల్లా వ్యాక్సిన్ ఇవ్వడానికి మొత్తం 12,089 మందిని అర్హులుగా గుర్తించాం.అందరికి రుబెల్లా వ్యాక్సిన్ అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: రుబెల్లా వ్యాక్సిన్ ఎవరికి ఇస్తున్నారు?

వైద్యాధికారి: రుబెల్లా వ్యాక్సిన్‌ను 9 నెలల వయస్సు నుంచి 15 సంవత్సరాల వయస్సు వారందరికి అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ప్రతీ నెల ఆసుపత్రిలో ప్రసవాలు జరుగుతున్నాయా?

వైద్యాధికారి: ప్రతీ నెల ఆసుపత్రిలో ప్రసవాలు బాగానే జరుగుతున్నాయి. గతంలో కంటే ప్రస్తుతం ప్రసవాల సంఖ్య పెరిగింది. నెలకు 3 నుంచి 4 ప్రసవాలు జరుగుతున్నాయి.

ఆంధ్రజ్యోతి: కేసీఆర్ కిట్స్‌తో ఆసుపత్రికి గర్భిణుల సంఖ్య పెరిగిందా?

వైద్యాధికారి:కేసీఆర్ కిట్‌తో ఆసుపత్రికి గర్భిణుల సంఖ్య పెరిగింది. గతంలో ఎక్కువగా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లేవారు. ప్రస్తుతం ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులనే ఆశ్రయిస్తున్నారు. వారికి ఇక్కడ మెరుగైన చికిత్సలు అందిస్తున్నాం.

- తాడ్వాయి

'రెడ్డీలకు 10శాతం రిజర్వేషన్ కల్పించాలి'

లింగంపేట : రెడ్డీలకు రాష్ట్ర ప్రభుత్వం 10శాతం రిజర్వేషన్లు కల్పించాలని రెడ్డి సంక్షేమ సంఘంరాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్‌రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం లింగంపేట మండల కేంద్రంలోని జీఎన్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రెడ్డీల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని, ప్రతీ మండలంలో రెడ్డి సంక్షేమ సంఘ భవనానికి రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని వారు తీర్మానం చేశారు.కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు సుభాష్‌రెడ్డి, సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి, మండల అధ్యక్షకార్యదర్శులు సంజీవరెడ్డి, మధుసుదన్‌రెడ్డి పాల్గొన్నారు.

హరితహారం అపహాస్యం...!

- నర్సరీలపై పర్యవేక్షణ కరువు
- మొక్కలకు బదులు పెరుగుతున్న గడ్డి



ఎర్రాపహాడ్ నర్సరీలో మొక్కలకు బదులు గడ్డి పెరుగుతున్న దృశ్యం



మొక్కలు లేని మట్టి బ్యాగులు

తాడ్వాయి: మండలంలోని ఎర్రాపహాడ్ అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీల్లో మొక్కలకు బదులు గడ్డి పెరుగుతుంది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యం కారణంగా అపహాస్యం పాలవుతుంది. ప్రభుత్వం లక్షల రుపాయలు వేచ్చించి హరితహారాన్ని విజయవంతం చేయాలని సంకల్పించిన ఫలితం లేకుండా పోతుంది. ఎర్రాపహాడ్‌లో అటవీశాఖ ఆధ్వర్యంలో నర్సరీలో లక్ష మొక్కలు పెంచడానికి అధికారులు ప్రణాళికలు రూపొందించారు. కాని నర్సరీపై అధికారుల పర్యావేక్షణ లేకపోవడంతో మొక్కలు ఏపుగా పెరగలేవు. మొక్కలకు బదులుగా నర్సరీల్లో గడ్డి ఏపుగా పెరుగుతుంది. మట్టి నింపిన బస్తాల్లో మొక్కలకు బదులు గడ్డి ఎక్కువగా ఉంది ఎప్పటికప్పుడు కూలీలతో గడ్డిని తొలగించకపోవడంతో మొక్కలు పెరగలేకుండా పోయాయి. లక్ష మొక్కలు పెంచాలని ప్రణాళికలు రూపొందించుకున్న 50 వేల మొక్కలైన పెరగలేవని స్థానికులు విమర్శిస్తున్నారు. మట్టి నింపిన చాలా బ్యాగుల్లో అసలు మొక్కలు లేకుండా పోయాయి. మండలంలోని కన్కల్‌గ్రామంలో ఉపాధిహామీ కింద, అటవీశాఖ ఆధ్వర్యంలో నర్సరీలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ సైతం ఆశించిన మేర మొక్కలు పెరగలేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాని అధికారుల పర్యావేక్షణ కరువవడంతో అనుకున్న స్థాయిలో ఫలితాలు రావడం లేదు. నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను తీసుకోకపోవడంతో చాలా మొక్కలు ఎండిపోతున్నాయి. మొక్కలు నాటిన అనంతరం సరైన వర్షాలు లేని కారణంగామొక్కలు ఎండిపోయాయి. నర్సరీల్లో పెంచే మొక్కల పై ఎప్పటికప్పుడు అధికారులు పర్యావేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నరు. నర్సరీల్లో మొక్కలు పెంచుతున్నామ అంటే పెంచుతున్నాం అన్నా రీతీలో అధికారుల తీరు నెలకొంది.

ఎల్లారెడ్డిలో 158. 4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

- ఎల్లారెడ్డి - తిమ్మారెడ్డి రహదారి బ్రిడ్జిపై నుంచి ప్రవహిస్తున్న వరదనీరు



పొంగిపొరుతున్న లింగంపేట పెద్దవాగు



అలుగు పారుతున్న కంచుమల్ చెరువు

ఎల్లారెడ్డి టౌన్ : ఎల్లారెడ్డిలో గత రాత్రి నుంచి కురుస్తున్న వర్షం 158. 4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు ఆదివారం తెలిపారు. భారీగా కురుస్తున్న వర్షంతో మండలంలోని కళ్యాణీ ప్రాజెక్టు పొంగిపొర్లుతోంది. దీంతో సంబందిత అధికారులు ప్రాజెక్టు నుంచి 3 గేట్లను పైకి ఎత్తి 3400 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న మంజీరా కాలువలోకి వదులుతున్నారు. ఇక ప్రాజెక్టులోకి 3400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నట్లు వారు తెలిపారు. మండలంలోని ఎల్లారెడ్డి - తిమ్మారెడ్డి రహదారి బ్రిడ్జిపై నుంచి ప్రవమిస్తున్న వరదనీరు ప్రవహిస్తుండడంతో తిమ్మారెడ్డి, తిమ్మారెడ్డి తండా, వెలుట్ల తదితర గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. కాగా మండలంలోని లక్ష్మాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని హాజీపూర్ జిట్యా తండాకు చెందిన లెనావత్ బుంద్యాకు చెందిన నివాసపు ఇళ్లు వర్షానికి శనివారం అర్ధరాత్రి పూర్తిగా కుప్పకూలి పోయింది. అదే ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులకు తృటిలో ప్రాణాపాయం తప్పినట్లు గ్రామస్థులు తెలిపారు. సర్పంచ్ బాలరాజ్, ఎంపీటీసీ రవిగౌడ్, రెవెన్యూ శాఖ నుంచి వీఆర్‌వో రవిలు సంఘటన స్థలానికి వెళ్లి నష్టం భారీగానే వాటిల్లినట్లు తెలిపారు. ఇక మండలంలో 34 ఇళ్లు పాక్షికంగా, ఒకటి పూర్తిగా ధ్వంసమైనట్లు గిర్దావార్ వెంకట్‌రెడ్డి తెలిపారు. భారీ వర్షంతో చెరువులు, కుంటలు జళకళను సంతరించుకున్నాయి. ఎల్లారెడ్డి శివారులోని పెద్ద చెరువులోకి వర్షపు నీరు భారీగా వచ్చి చేరుతుంది.

పోచారం ప్రాజెక్టులో 13.5 అడుగులకు చేరిన నీరు

నాగిరెడ్డిపేట: గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షం కారణంగా పోచారం ప్రాజెక్టులో ఆదివారం నాటిని నీటి మట్టం 13.5 ఫీట్లకు చేరుకుంది. ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 21 ఫీట్లు కాగా ఆదివారం సాయంత్రానికి 13.5 ఫీట్లకు చేరుకుంది. లింగంపేట, గాంధారి, మంచిప్ప అడవుల్లో కురిసిన భారీ వర్షాల ద్వారా లింగంపేట వాగు ద్వారా 2100 క్యూసెకుల వరద నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుంది. దీంతో ప్రాజెక్టులో క్రమక్రమంగా నీటి మట్టం పెరుగుతుంది. సోమవారం ఉదయం నాటిని 15 ఫీట్ల వరకు పెరిగే అవకాశం ఉంది.

పొంగిన వాగులు నిండిన చెరువులు..

లింగంపేట : మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి వాగులు పొంగిపొరుతున్నాయి. చెరువులు నిండు కుండలా నిండాయి. మండలంలో శనివారం 9సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ మోతీసింగ్ తెలిపారు. గాంధారి, మచ్చిపల్లిలో భారీ వర్షం పడడంతో పెద్దవాగు, పాములవాగులు పొగిపొరాయి, పెద్దమొత్తంలో మండలంలోని లింగంపేట, కంచుమల్, భవానీపేట, పోతాయిపల్లి, పొల్కంపేట, కొర్పోల్, శెట్పల్లి, మెంగారంలలోని చెరువులు నిండుకుండలా నిండాయి.

సదాశివనగర్‌లో 92.4మి.మీల వర్షపాతం..

సదాశివనగర్ రూరల్: మండలంలో శనివారం, ఆదివారం కురిసిన భారీ వర్షానికి వాగులు పొంగిపొర్లాయి. శనివారం రాత్రి 92.4మి.మీల వర్షపాతం కురవడంతో అమర్లబండ చెరువు అలుగు పొంగిపొర్లగా ధర్మారావుపేట్, లింగంపల్లి చెరువుల్లో భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. గత వారం రోజులుగా వర్షభావ పరిస్థితులతో మొక్కజొన్న ఏపుగా పెరిగినప్పటికి వేరు వ్యవస్థ బలహీనంగా ఉండడంతో శనివారం, ఆదివారం కురిసిన భారీ వర్షానికి వందలాది ఎకరాల మొక్కజొన్న నేలకొరిగినట్లు రైతులు తెలిపారు.

తాడ్వాయిలో భారీ వర్షం..

తాడ్వాయి: తాడ్వాయిలో ఆదివారం భారీ వర్షం కురిసింది.మండలంలోని వాగులు, ఒర్రెలు పొంగి ప్రవహించాయి. చెరువులు, కుంటల్లోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతుంది. మండలంలోని ప్రదాన చెరువులైన నందివాడ, దేమికలాన్ పెద్ద చెరువు, చిన్న చెరువు, ఎర్రాపహాడ్ పెద్ద చెరువు, బ్రాహ్మణ్‌పల్లి చెరువు, చిట్యాల చెరువు, తాడ్వాయి ఊర చెరువు, కాలోజీవాడి చెరువు, సంగోజీవాడి చెరువు చందాపూర్ చెరువులోకి వరద నీరు వచ్చి చేరుతుంది.



పొంగిపొర్లుతున్న అమర్లబండ చెరువు అలుగు



పోచారం ప్రాజెక్టులో 13.5 అడుగులకు చేరిన నీరు



ఎల్లారెడ్డి - తిమ్మారెడ్డి రహదారి బ్రిడ్జిపై నుంచి ప్రవహిస్తున్న నీరు

మరణంలోనూ వీడని ప్రేమానుబంధం

● తల్లి మరణాన్ని తట్టుకోలేక ఆగిన కూతురి గుండె


మృతి చెందిన తల్లి కూతుళ్లు

నాగిరెడ్డిపేట: తల్లీకూతుళ్ల ప్రేమానుబంధం నిజజీవితంలోనే కాకుండా మరణంలోనూ వీడలేదు. దీంతో తల్లి మరణాన్ని తట్టుకోలేక గుండె ఆగి కూతురు మృతి చెందిన సంఘటన ఆదివారం ఉదయం కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం గోలిలింగాల్ గ్రామంలో చోటు చేసుకుంది. గోలిలింగాల్ గ్రామానికి చెందిన కోడే రామమ్మ(55) అనారోగ్యంతో ఆదివారం ఉదయం మృతిచెందగా ఇంట్లోనే ఉంటున్న కూతురు కోడే మల్లవ్వ(30) తల్లి మరణాన్ని తట్టుకోలేక గుండె ఆగి మృతి చెందింది. తల్లీకూతుళ్ల మృతితో గోలిలింగాల్ గ్రామంలో ప్రజలు తల్లీకూతుళ్లల ప్రేమానుబంధాన్ని చూసి కంటతడి పెడుతున్నారు. ఈ సంఘటనకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గోలిలింగాల్ గ్రామానికి చెందిన కోడే రామమ్మ భర్త పెంటయ్య దంపతులకు కోడే మల్లవ్వ కూతురు ఉంది. గ్రామానికి చెందిన కూతురికి ఇల్లరికం తెచ్చుకోని వివాహం చేశారు. కొంతకాలం వీరి జీవితం సాఫీగా జరిగిన విఠల్ మల్లవ్వకు విడాకులు ఇచ్చారు. ఈ దంపతులకు పవిత్ర అనే 10సంవత్సరాల కూతురు ఉంది. మల్లవ్వ తన కూతురుతో పాటు తల్లి రామమ్మ ఇంటి వద్దనే కూలీ నాలీ చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. తల్లి రామమ్మకు అనారోగ్యం కావడంతో వైద్యులకు ఎంత చూపించిన ప్రయోజనం లేక ఆదివారం ఉదయం కన్నుమూసింది. ఇంట్లోనే ఉన్న కూతురు మల్లవ్వ తన తల్లి మరణాన్ని తట్టుకోలేక గుండెనొప్పికి గురైంది. తల్లి మృతి చెందిన వార్త తట్టుకోలేని కూతురు గుండెఆగి అక్కడికక్కడే మృత్యువాత పడింది. దీంతో గ్రామంలో తల్లీకూతుళ్ల మృతి పట్ల గ్రామ ప్రజలు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నారు. జీవించి ఉన్నంత కాలంలోనే కాకుండా మరణంలో సైతం తల్లికూతుర్లు ఇద్దరు ఒకేసారి మృతి చెందడం విషాదకరమని గ్రామస్థులు అంటున్నారు. మృతి చెందిన మల్లవ్వ కూతురు పవిత్ర స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి చదువుతుంది. తల్లి, అమమ్మ మృతితో ఆ బాలిక అనాథ అయ్యింది. సర్పంచ్ శివకుమార్‌తో పాటు గ్రామస్తులందరు ఆదివారం సాయంత్రం తల్లికూతురుల అంత్యక్రియాల్లో పాల్గొని నిర్వహించారు.

జిల్లా నుంచి చాలా నేర్చుకున్నా..

● సమష్టి కృషితోనే విజయాలు సాధించాం
● ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో హైదరాబాద్ కలెక్టర్ యోగితారాణా
● హాజరైన ఇన్‌చార్జి కలెక్టర్, సీపీ, ఇతర ఉద్యోగులు



యోగితా రాణాను భారీ గజమాలతో సత్కరిస్తున్న జిల్లా ఉద్యోగులు

నిజామాబాద్ అర్బన్: జిల్లా నుంచి చాలా విషయాలు నేర్చుకున్నానని, అధికారుల అందరి సహకారంతో విజయాలు సాధించానని బదిలీ అయిన కలెక్టర్ యోగితారాణా అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీరామగార్డెన్‌లో జిల్లా ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి దంపతులు, సీపీ కార్తికేయ, బోధన్ సబ్ కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఇతర అధికారులు హాజరై యోగితారాణాకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ జిల్లా కలెక్టర్‌గా తనను నియమించిన సీఎం కేసీఆర్‌కు యోగితారాణా ధన్యవాదాలు తెలిపారు. ఆయనకు రుణపడి ఉంటానని, సీఎం చొరవ, ఉద్యోగుల సహకారంతో జిల్లాను ముందంజలో ఉంచానన్నారు. ఉద్యోగులు మంచి పనులు చేస్తూ ప్రజాదరణ పొందినప్పుడే ఆ ఉద్యోగికి సార్థకత వస్తుందన్నారు. జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతోనే జిల్లాను ఢిల్లీ స్థాయిలో నిలబెట్టగలిగానన్నారు. జిల్లా ప్రజలు, అధికారులకు ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు, ఉద్యోగులు ఎప్పుడూ ప్రజలకు జవాబుదారీ అని, వారు చెల్లించిన ట్యాక్స్‌లతోనే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు వస్తున్నాయన్నారు. ఎంత సంపాదించామనేకంటే ఎంతమందికి సహాయం చేశామన్నదే ముఖ్యమన్నారు. 58 ఏళ్ల సర్వీసులో అవినీతికి ఆస్కారం లేకుండా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పిన మరణం కథ అందరిలో ఎంతో ఆసక్తిని కలిగించింది. జిల్లాలో పనిచేసిన కాలంలో ఎంతో నేర్చుకున్నానని, ఇక్కడి అధికారులు, ఉద్యోగుల సహకారం ఎప్పటికీ మరువలేనన్నారు. జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ, మేడమ్‌ను ఆదర్శంగా తీసుకుని అన్ని శాఖలు సమన్వయంతో ముందుకువెళ్లాయన్నారు. అధికారులు నీతి, నిజాయితీ, నిబద్ధతతో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఇకపై సైతం కొనసాగిస్తామన్నారు. పోలీస్ కమిషనర్ కార్తికేయ మాట్లాడుతూ, మంచి పరిపాలనా నైపుణ్యం మేడమ్ యోగితారాణా వద్ద నేర్చుకున్నానన్నారు. పోలీసుశాఖకు పూర్తి సహకారం అందించి, అన్ని విధాలా సహకరించారన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యోగులు యోగితారాణాను భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ సిక్తాపట్నాయక్, డిచ్‌పల్లి బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య, డీఎఫ్‌వో ప్రసాద్, ఆర్డీవో వినోద్‌కుమార్, డీఈవో నాంపల్లి రాజేష్, డీఎంహెచ్‌వో వెంకట్, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మైనారిటీ గురుకులాల్లో 'రాజకీయం'

● అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు భరించలేక ప్రిన్సిపాళ్ల రాజీనామా ● కోటగిరి రెసిడెన్షియల్‌లో నెల రోజుల్లో ఇద్దరు ఔట్



వర్నిలో కొనసాగుతున్న కోటగిరి మైనారిటీ రెసిడెన్షియల్

బోధన్: తెలంగాణ ప్రభుత్వం ప్రతి పేద విద్యార్థికీ మెరుగైన విద్యనందించేందుకు కులాలవారీ రెసిడెన్షియళ్లను ఏర్పాటుచేయగా, ఈ రెసిడెన్షియళ్ల రాజకీయాలకు కేంద్రబిందువుగా మారుతున్నాయి. జిల్లాలోని మైనారిటీ రెసిడెన్షియళ్ల రాజకీయరంగును పులుముకుని అధికార పార్టీ నేతల కనుసన్నల్లో నడవాల్సిన దుస్థితి ఏర్పడింది. విద్యాలయాలకు సైతం గులాబీరంగును అంటేలా చేస్తున్నారు. మైనారిటీ రెసిడెన్షియళ్లలో అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు భరించలేక ప్రిన్సిపాళ్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేస్తున్నారు. అధికార పార్టీ చోటా, మోటా నేతలు వాటాల కోసం ప్రిన్సిపాళ్లపై ఒత్తిడి పెంచుతున్నారు. అటెండర్ నుంచి టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్ వరకు అందరినీ తమవారిని నియమించాలని, అన్నింటిలో తమకు వాటాలు ఇవ్వాలని ఆంక్షలు విధిస్తున్నారు. ఒత్తిళ్లు తట్టుకోలేక అధికార పార్టీ నేతల కబంధహస్తాల నుంచి బయట పడలేక ఏకంగా తమ ఉద్యోగాలను వదిలి బయటకు వచ్చేస్తున్నారు. మైనారిటీ గురుకులాలు రాజకీయ కేంద్రబిందువులుగా మారాయి. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన చోట రాజకీయాలు చేస్తూ అన్నింటిలో నేతలు తలదూరుస్తున్నారు. మెస్, క్యాటరింగ్, దోబీ, మంగళి, కీపర్, శానిటేషన్, ఇలా ఒక్కటేమిటి.. అన్నింటిలో అధికార పార్టీ నేతల హవా కొనసాగుతుంది. ఉన్నది లేన్నట్టు.. లేనిది ఉన్నట్టు కనికట్టు చేస్తూ ప్రిన్సిపాళ్లపై తీవ్ర ఒత్తిడి పెంచేస్తున్నారు. ఈ వ్యవహారంలో అధికార పార్టీకి సంబంధించిన కీలకమైన హోదాలో ఉన్న వ్యక్తుల ప్రభావం అధికంగా ఉండటంతోనే చోటా, మోటా నేతలు మైనారిటీ గురుకులాల్లోకి నేరుగా వెళ్లి ప్రిన్సిపాల్, సిబ్బందిపై ఒత్తిడి పెంచే పరిస్థితులు ఏర్పరుస్తున్నారు. మైనారిటీ రెసిడెన్షియళ్ల ప్రారంభమైనప్పటినుంచి ఇప్పటివరకు ఏ ఒక్క రెసిడెన్షియల్‌లోనూ ప్రిన్సిపాళ్లు పూర్తిస్థాయిలో విధులు నిర్వర్తించలేదు. రెండు, మూడు నెలలు పనిచేశారంటే ఈ ఉద్యోగం మాకొద్దు మహాప్రభో అంటూ దండం పెట్టి మరీ బయటకు వస్తున్నారు. ఇందుకు నిదర్శనం ఇటీవల కోటగిరి నుంచి వర్నికి మార్చిన మైనారిటీ రెసిడెన్షియల్ అనే చెప్పుకోవచ్చు. విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలైనా గడవకముందే ఇద్దరు ప్రిన్సిపాళ్లు మారారు. గతంలో మైనారిటీ రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన ఇమానియేల్ వివిధ కారణాలతో బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ప్రిన్సిపాల్ బాధ్యతల నుంచి తప్పుకున్నానని ఆయన చెబుతుండగా, అవినీతి ఆరోపణల కారణంగా ఆయనను విధుల నుంచి తప్పించారన్న ప్రచారం మరోవైపు సాగుతోంది. అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు, అవినీతికి సహకరించలేదన్న అక్కసుతోనే ఆయనను బాధ్యతల నుంచి తప్పించారని మరికొందరి వాదన. ఇమానియేలు ప్రిన్సిపాల్ బాధ్యతల నుంచి తప్పుకోగానే కోటగిరి మండల కేంద్రానికి చెందిన ప్రభాకర్‌రావు అనే రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడిని మైనారిటీ రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్‌గా నియమించారు. ఆయన పట్టుమని పదిరోజులైనా పనిచేయలేదు. అక్కడున్న రాజకీయ పరిస్థితులు, ఒత్తిళ్లు ఆయనను విధుల నుంచి తప్పుకునేలా చేశాయి. పేరుకు గురుకుల పాఠశాల అయినా అక్కడ కిందినుంచి పైవరకు రాజకీయ గురుకులంగానే మారింది. అటెండర్‌ను నియమించాలన్నా, స్కావెంజర్, వంటమనిషి, చివరకు మంగళిని పనిలో పెట్టుకోవాలన్నా అధికార పార్టీ నేతల ప్రసన్నం కావాల్సిందే. ఇన్ని ఒత్తిళ్ల మధ్య అక్కడ విధులు నిర్వహించలేక ప్రిన్సిపాళ్లు తమకెందుకు ఈ ఒత్తిళ్లు అంటూ విధుల నుంచి తప్పుకుంటున్నారు. దాదాపు జిల్లాలోని అన్ని మైనారిటీ రెసిడెన్షియళ్లకు రిటైర్డ్ ఎంఈవోలు, రిటైర్డ్ పీజీ హెచ్‌ఎంలు ప్రిన్సిపాళ్లుగా పనిచేస్తున్నారు. దాదాపు అన్నిచోట్లా అందరిదీ ఇదే పరిస్థితి. బోధన్‌కు సంబంధించిన మైనారిటీ రెసిడెన్షియల్‌లో కూడా ఇలాంటి ఒత్తిళ్లు ఉన్నట్లు తెలుస్తుంది. ఇక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపాల్ సైతం ఒత్తిళ్ల మధ్య విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. గురుకులాల్లో ఇదెక్కడి రాజకీయాలని ముక్కున వేలేసుకునే పరిస్థితి వచ్చింది. ఇన్ని రాజకీయాల మధ్య విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతారా? రాజకీయ రంగులు నేర్పుతారా? అన్న సందేహం వ్యక్తమవుతోంది. రోజుకో ప్రిన్సిపాల్ మారుతుంటే రెడెన్షియళ్ల నిర్వహణ ఎలా ఉంటుందో చెప్పనక్కర్లేదు. మైనారిటీ రెసిడెన్షియళ్లలో ఇంత ఘోరం, దారుణమైన పరిస్థితులు నెలకొనేందుకు పార్టీ నాయకులు ఒక కారణమైతే, జిల్లాస్థాయి అధికారులు ఈ వ్యవహారాల పట్ల చూసీచూడనట్లుగా వ్యవహరించడం, రాజకీయాల్లో తామెందుకు తలదూర్చాలన్న బావనలో ఉండటంతో ఈ విషయం ముదిరి పాకన పడేలా చేస్తుంది. జిల్లాలోని అన్ని మైనారిటీ రెసిడెన్షియళ్లలోనూ ఇలాంటి పరిస్థితులే నెలకొన్నా జిల్లా ఉన్నతాధికారులు ఎందుకు చొరవ చూపలేకపోతున్నారన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇవే పరిస్థితులు ముమ్మందు కొనసాగితే మైనారిటీ రెసిడెన్షియళ్లు అటకెక్కే ప్రమాదముంది. ఏడాదికాలంపాటు అరకొర వసతుల మధ్య కోటగిరిలో కొనసాగిన మైనారిటీ రెసిడెన్షియల్ తీవ్ర విమర్శలు, రాజకీయ ఒత్తిళ్లతో రచ్చకెక్కడంతో వర్నికి మకాం మార్చారు. ప్లేసు మారినా రాజకీయాలు మాత్రం తగ్గలేదు. కోటగిరి నుంచి వెళ్లి మరీ అధికార పార్టీ చోటా, మోటా నేతలు మైనారిటీ రెసిడెన్షియళ్లలో పెత్తనం చెలాయిస్తున్నారు. ఇలాంటి పరిస్థితి అన్ని చోట్లా మైనారిటీ రెసిడెన్షియళ్లలో నెలకొన్నట్లు అక్కడ పనిచేస్తున్న సిబ్బందే పేర్కొంటున్నారు. మైనారిటీ రెసిడెన్షియళ్లు రాజకీయాలకు కేంద్రబిందువులైతే ఎలాగన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇలా అయితే ప్రభుత్వ లక్ష్యం పక్కదారి పట్టే ప్రమాదముంది. మైనారిటీ రెసిడెన్షియళ్లలో నెలకొన్న రాజకీయ ఒత్తిళ్లు, అవినీతి బాగోతాలపై విజిలెన్స్ కమిటీలు, జిల్లా అధికార యంత్రాంగానికి తెలిసినా అధికార పార్టీ నేతల అండదండలుండటంతో ప్రశ్నించే సాహసం ఎవరూ చేయడం లేదు.

వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన సీఎం

● కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

ఇందూరు: వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి, రైతాంగాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం కేసీఆర్‌కు అవార్డు దక్కడం పట్ల టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. టీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో ఆదివారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి టీఆర్‌ఎస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, రైతాంగాన్ని ఆదుకునేందుకు నిరంతర విద్యుత్, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి సీఎం చిత్తశుద్ధితో కృషి చేస్తుండడంతో కేంద్ర ప్రభుత్వం అగ్రికల్చరల్ పాలసీ లీడర్‌షిప్ అవార్డు ప్రకటించిందన్నారు. సీఎం కేసీఆర్ మూడేళ్ల పాలనలో వ్యవసాయ రంగంలో రైతుల అభ్యున్నతికి నిర్విరామ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎంకు దక్కుతుందన్నారు. సమైక్య పాలనలో విద్యుత్ కోసం రైతులు ఎన్నో కష్టాలు పడ్డారన్నారు. సీఎంగా కేసీఆర్ పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, రెండు పంటలకు ఎకరాకు ఎనిమిది వేలు ఉచితంగా అందజేయడం, గోదాంల నిర్మాణం, మధ్యాహ్నం పూట తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా, కల్తీపై కఠిన చర్యలు తీసుకునేందుకు పీడీ యాక్ట్, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రెండుపంటలకు నీరందించడం వంటి పలు కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. రైతులు ఆర్థికాభివృద్ధి సాధించాలనే లక్ష్యంగా సీఎం అనేక సంస్కరణలు చేపడుతున్న విషయాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక అవార్డును ప్రకటించడం పట్ల తెలంగాణ రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ముందుగా సీఎం చిత్రపటానికి టీఆర్‌ఎస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ పట్వారి గంగాధర్‌రావ్, న్యాయవాది సుదర్శన్‌రావ్, సుక్క గంగాధర్, రవీందర్‌రెడ్డి, డీసీఐసీ చైర్మన్ మాయావార్ రాజేశ్వర్, ముప్ప శ్రీనివాస్, రేసు హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రావణ మాస అమావాస్య



మట్టి ఎద్దులను కొనుగోలు చేస్తున్న దృశ్యం

నిజామాబాద్ కల్చరల్: జిల్లావ్యాప్తంగా సోమవారం శ్రావణ అమావాస్యను జరుపుకోనున్నారు. సంవత్సరం పొడవునా వచ్చే అమావాస్యల్లో ఇది ఎంతో విశిష్టమైనది. ఈ రోజున ప్రత్యేకంగా పితృదేవతలకు పూజలు నిర్వహిస్తారు. శని, దుర్గాదేవి, గణపతి, నవగ్రహ, నల్లహనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుగనున్నాయి. నల్ల హనుమంతుడికి, గణపతి, అమ్మవారు, నవగ్రహాలకు ఈరోజు పూజలు నిర్వహించిన భక్తులకు గ్రహదోషాలు తొలగిపోతాయని శాస్త్రవచనం. ముఖ్యంగా ఏలినాటి శని, అష్టమ, అర్ధాష్టమ శని దోషాలున్నవారు ఈ రోజున అమ్మవారిని పూజిస్తే దోషాలు తొలగిపోతాయని పండితులు పేర్కొంటున్నారు. శ్రావణ మాస చివరి సోమవారం కావడంతో శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, బిల్వార్చనలు నిర్వహించనున్నారు. ప్రసిద్ధ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న నీలకంఠేశ్వరాలయం, శంభులింగేశ్వరాలయం, నగరేశ్వరాలయం, ఉమామహేశ్వరాలయం, మనోకామేశ్వరాలయం, భీమారాయాలయం, ఓంకారేశ్వరాలయం, గాజుల్‌పేట్ నల్లహనుమాన్ ఆలయం, శ్రద్ధానంద్‌గంజ్ హనుమాన్ తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నపూజ, అన్నదానం కార్యక్రమాలు జరుగనున్నాయి. ఎడ్ల పొలాల అమావాస్య కావడంతో పూజా సామాగ్రి కొనుగోళ్లతో మార్కెట్ సందడిగా మారింది. మట్టితో తయారుచేసిన ఎడ్లను పూజించేందుకు కావల్సిన వస్తువులను కొనుగోలు చేశారు. ఉదయం నుంచి వర్షం ఉండడంతో వ్యాపారం మందకొడిగా సాగింది. సాయంత్రం వర్షం తగ్గుముఖం పట్టడంతో కొనుగోళ్లతో మార్కెట్ సందడిగా మారింది.

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▸ ....
2. NGKI ▸ ....
3. DMBU ▸ ....
4. MEUT ▸ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▸ ....
2. తణంక్ష ▸ ....
3. త్తిడిఒ ▸ ....
4. సంవికా ▸ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.



సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటిమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.

మీకు తెలుసా?

